కేయూ విద్యార్థి, ఉద్యోగుల సమస్యలపై కొట్లాడుతా..

క్యాంపస్‌లో విద్యార్థి, ఉద్యోగుల మొదటి ప్రాధాన్యతా
ఓటు అభ్యర్థించిన రాకేశ్‌రెడ్డి

కేయూలో ఓట్లు అభ్యర్థిస్తున్న రాకేశ్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, మే 25 : కేయూ బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అభ్యర్థి రాకేశ్‌రెడ్డి హాజరై తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, రూ.5లక్షల క్రెడిట్ కార్డు, రుసుం లేని పరీక్షలు ఇలాంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలోతొక్కే ప్రమాదం ఉందని, తనను గెలిపిస్తే ప్రభుత్వంపై కొట్లాడుతానని రాకేశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న చరిత్ర ప్రజలందరికీ తెలుసని, 56 క్రిమినల్ కేసులున్న వ్యక్తికి ఆ పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు. నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడిచిన 6 నెలల్లో చేసింది శూన్యమని, మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నిక చెంపపెట్టు కావాలన్నారు. వరంగల్ ప్రజలు తమ విలువైన ఓటుతో ఆశీర్వదించి గెలిపిస్తే తప్పక పుట్టిన గడ్డకు సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాలమాకల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, నాయకులు కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, పసునూరి టోని, కొమురం సిద్ధు, రాజశేఖర్, సురేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతులు అనువైన విత్తనాలను ఎంచుకోవాలి

మాట్లాడుతున్న ఉషాదయాళ్

గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

సంగెం, మే 25 : రైతులు విత్తన ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ అన్నారు. మండలంలోని లోహిత, రాంచంద్రాపురం గ్రామాల్లో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో సన్నధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు విత్తన డీలర్ నుంచి బ్రాండ్ పేరు లాట్ నంబర్, ధర, రైతు చిరునామా, సంతకం, డీలర్ సంతకంతో బిల్లు, ఖాళీ సంచితో పాటు కొన్ని విత్తనాలను తీసుకొని పంట అయిపోయేవరకు భద్రపరుచుకోవాలన్నారు. నాసిరకం విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కాపులకనపర్తి సొసైటీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం, కృష్ణారెడ్డి, ఏవో యాకయ్య, ఏఈవోలు అఖిల్, సాగర్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి: వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏడీఏ దామోదర్‌రెడ్డి సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని బైరాన్‌పల్లి, సూదన్‌పల్లి, నాగారం, సీతానాగారం, వంగపహాడ్‌లో రైతులకు విత్తనాల కొనుగోలుపై ఏవో అనురాధతో కలిసి ఆయన అవగాహన సదస్సులు నిర్వహించారు. సదస్సులో సీఐ సురేశ్, ఏవోలు భాస్కర్, క్రాంతికుమార్, కల్పన పాల్గొన్నారు.

కేయూ అభివృద్ధి కోసమే కృషి చేశా : మాజీ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, మే 25 : కేయూ అభివృద్ధి కోసమే కృషి చేశానని వ్యక్తిగత అభివృద్ధి, ప్రయోజనాలకంటే వ్యవస్థకే పెద్దపీట వేశానని మాజీ వీసీ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తను ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడ లేదని, ఈ విషయం అందరికీ తెలుసునని, కొంతమంది అభివృద్ధి నిరోధకులు తనపై దుష్ప్రచారం చేసినంత మాత్రాన తన వ్యక్తిత్వం ఏమీ మసక బారదన్నారు.

పట్టభద్రులు నీతివంతుడిని గెలిపించాలి

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

వరంగల్, మే 25 : పట్టభద్రులు, మేధావులు అంతా 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటెయ్యాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. నీతివంతమైన అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరారు. అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే సీఎం రేవంత్ రెడ్డికి సోయి వస్తదన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిలర్ మల్లన్నకు బుద్ధి చెప్పాలి

- అమాయకుల జీవితాలతో ఆడుకున్న నవీన్‌ను ఓడించాలి
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


పీడీఆర్ గార్డెన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, మే 25 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎంతో మందిని బ్లాక్ మెయిల్ చేసి కోట్ల రూపాయలు సంపాదించాడని, ఉన్నత చదువులు చదివిన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలిస్తే పట్టభద్రుల కోసం పోరాటం చేస్తాడని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కోనాయిమాకుల పీడీఆర్ గార్డెన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రౌడీలు, గుండాలకు టికెట్లు ఇస్తే బీఆర్ఎస్ మాత్రం పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసే వ్యక్తికి టికెట్ ఇచ్చిందన్నారు. తీన్మార్ మల్లన్న ఎంతో మంది ఉద్యోగులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు చివరకు సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుర్మార్గుడని, అతడు గెలిస్తే దొంగలకు తాళం ఇచ్చినట్లేనని పేర్కొన్నారు. గెలిస్తే పదవిని అడ్డం పెట్టుకొని కోట్లు సంపాదించుకుంటాడని ఆరోపించారు. రైతు బంధు అడిగితే చెప్పులతో కొడ్తామని చెప్పిన మల్లన్నకు పట్టభద్రులు ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో మార్పు మొదలైందని, కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. బీజేపీ అభ్యర్థి ఓటు వేసినా లాభం లేదన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో రాకేశ్‌రెడ్డి గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో 14,665 ఓట్లు ఉన్నాయని, అందరూ ఓటింగ్‌లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పండించిన పంటలను కొనేనాధుడు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు పోలీసు ధర్మారావు, గూడ సుదర్శన్‌రెడ్డి, కార్పొరేటర్ గద్దె బాబు, మండలాధ్యక్షుడు సారంగపాణి, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు సుంకరి శివకుమార్, బోడకుంట్ల ప్రకాశ్, అంకతి నాగేశ్వర్‌రావు, గోలి రాజయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గుర్రం రఘు, బాలకృష్ణ, దామోదర్, జక్కు మురళి, ప్రమోద్, జూలూరి లెనిన్, ప్రసాద్, ఉజ్వల్, అభిషేక్, నాగరాజు, అజార్ పాల్గొన్నారు.

కలెక్టరమ్మా.. అధిక తేమతో ఇబ్బందులు పడుతున్నం!

- మిల్లర్లతో మాట్లాడి చొరవ చూపాలని రైతుల వేడుకోలు
- 15 రోజులైనా ధాన్యం కొనుగోలు చేయలేదని రైతు ఆవేదన
- ప్రగతిసింగారం, వసంతాపూర్‌లో కలెక్టర్ పర్యటన
- జిల్లాలో 160 సెంటర్లలో 70వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తని వెల్లడి

ధాన్యం తేమను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

శాయంపేట, మే 25 : మండలంలోని ప్రగతిసింగారం, వసంతాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం తనిఖీ చేశారు. ప్రగతిసింగారంలో ధాన్యం అధికంగా ఉండడంతో ఆరా తీశారు. సెంటర్ నుంచి ట్యాగ్ అయిన రైతులు 370 మంది కాగా, కూపన్లు 82 మందికి ఇచ్చామని చెప్పడంతో ఇంత తక్కువేంటి అని అధికారులను ప్రశ్నించారు. రజినీకాంత్ అనే రైతు 15 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు. ఇన్ని రోజులెందుకైందని అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. అందరికీ టార్పాలిన్ షీట్లు ఇవ్వాలని సూచించారు. వానల వల్ల ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉన్నదని, మిల్లర్లతో మాట్లాడి తేమ ఎక్కువున్నా తీసుకునేలా చొరవ చూపాలని రైతులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాయంపేట మండలంలో ఇంకా కొంత కొనుగోళ్లు మిగిలి ఉన్నాయన్నారు. రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 70వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. అలాగే మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మహిళా సంఘాలు అందిస్తున్న యూనిఫామ్స్ కుట్టు కేంద్రాన్ని తనిఖీ చేశారు. 1326 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ కుట్టాలని ఆర్డర్ ఇచ్చినట్లు మహిళలు కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి విజయభాస్కర్, ఎంపీడీవో ఫణిచంద్ర, తహసీల్దార్ సుభాషిణీ, ఏవో గంగాజమున, ఐకేపీ ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, ఏఈవో అమ్మద్‌రజా పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి

హనుమకొండ చౌరస్తా: రాజాజీనగర్ నుంచి బొక్కల గడ్డ వరకు ఎలాంటి అక్రమ నిర్మాణాలు ఉన్నా వెంటనే వాటిని తొలగించాలని, నయీంనగర్ నాలా నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నయీంనగర్ నాలా నిర్మాణ పనులపై అధికారులతో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నయీంనగర్ నాలా నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రానున్న వర్షకాలం దృష్ట్యా వరద ప్రభావంతో నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా నయీంనగర్ నాలా నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆర్డీవో వెంకటేశ్, రాజయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

చెన్నారావుపేట, మే 25: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. శనివారం ఆమె మండల కేంద్రంతో పాటు ముగ్దంపురంలోని కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

న్యూశాయంపేట, మే 25 : ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మధురిమ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 7 జీపీఏ ఆపై కలిగిన దివ్యాంగ విద్యార్థులకు గుర్తింపు పొందిన జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని, దరఖాస్తులను telanganae pass.cgg.gov.inలో నమోదు చేసుకోవాలని, చివరి తేదీ ఈ నెల 30 వరకు ఉన్నదని పేర్కొన్నారు.

48గంటలు మద్యం షాప్‌లు బంద్

సుబేదారి, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శనివారం సాయంత్రం 4గంటల నుంచి సోమవారం సాయంత్రం 4గంటల వరకు 48గంటలు మద్యం షాప్‌లు మూసివేయాలని సీపీ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వులను అతిక్రమించిన మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

బాలికను అప్పగింత..

ఖిలావరంగల్, మే 25: తల్లి మందలించిందని శనివారం హుజూరాబాద్ నుంచి ఓ పదేళ్ల బాలిక ఇంటి నుంచి పారిపోయి వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. అనుమానాస్పదంగా తిరుగుతున్న చిన్నారిని ఆర్పీఎఫ్ ఏఎస్సై ఎంవీరావు, కానిస్టేబుల్ డీ యాలాద్రి చేరదీసి కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. అనంతరం చైల్డ్‌లైన్ ప్రతినిధి ఎన్ మౌనికకు అప్పగించగా, ఆమె కౌన్సెలింగ్ నిర్వహించి బాలిక తండ్రి జితేందర్‌కు అప్పగించినట్లు ఆర్పీఎఫ్ పోలీసులు వెల్లడించారు.

చెరువుల వద్ద మొక్కలు నాటాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మే 25 : నగర పరిధిలోని చెరువుల గట్ల వెంబడి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హార్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్‌లోని చెరువులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తక్కువ సమయంలో ఏపుగా పెరిగే మొక్కలను చెరువులు, కుంటల వెంబడి నాటేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. 7 నర్సరీలను నిర్వహిస్తున్నామని, హరితహారంలో 5 లక్షల మొక్కలు

మాట్లాడుతున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నాటాల్సి ఉందని అధికారులు తెలిపారు. ప్రజలకు పంపిణీ చేయడానికి హోం సీడ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అటవీ శాఖ వారితో సమన్వయం చేసుకోని వెదురు మొక్కలు తెప్పించాలని కమిషనర్ సూచించారు. హార్టికల్చర్ అధికారి రమేశ్, ప్రిన్సి పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

మడికొండ, మే 25: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు దురిశెట్టి వెంకటలక్ష్మి అన్నారు. గ్రేటర్ 44వ డివిజన్ లక్ష్మీపురంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని, ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మహిళా ఓట్లు దున్నుకోవడానికే వాగ్దానాలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. మహిళలకు పట్టణంలో ఉపాధి సమస్య తీవ్రంగా ఉందని, ఉపాధి సమస్యపై అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆలోచన చేయాలని కోరారు. మామునూరు అనూష, ఈసంపెళ్లి మంజుల, ఏనుగుల కల్పన, పద్మక్క, మామునూరు ఎలిషా, సంగీత, జ్యోతి, సీమియం పాల్గొన్నారు. శనివారం లక్ష్మీపురం ప్రాంతంలో ఐద్వా ఏరియా సమావేశం ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షతన జరిగింది.

పవర్‌గ్రిడ్‌లో కొండచిలువ కలకలం

కొండచిలువను పట్టుకుంటున్న అటవీశాఖ అధికారులు

దామెర, మే 25 : మండలంలోని ఓగులాపురం పవర్ గ్రిడ్‌లో శనివారం కొండచిలువ సంచరించడం ఉద్యోగులను కలవరానికి గురి చేసింది. పవర్‌గ్రిడ్‌లోకి వచ్చిన కొండ చిలువను ఉద్యోగులు గుర్తించగా, అక్కడి సిబ్బంది మనోహర్ దాన్ని బంధించాడు. విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలుపగా, బీట్ ఆఫీసర్ అశోక్, స్వామి, కొమురయ్య పవర్ గ్రిడ్‌కు చేరుకుని కొండచిలువను తీసుకెళ్లారు.

పద్మ అవార్డ్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, మే 25 : భారత ప్రభుత్వం 26 జనవరి 2025న పద్మ అవార్డ్స్ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్ కుమార్ తెలిపారు. https://padmaawards.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని, చేసిన సేవలకు సంబంధించిన వివరాలు, ప్రెస్ క్లిప్స్, ఫొటోలతో సహా (3) సెట్లు తయారు చేసి జూన్ 3 లోపు కేడీసీ ఎదురుగా ఉన్న జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో అందజేయాలన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : డీఆర్వో ప్రావీణ్య

ఖిలావరంగల్, మే 25: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఆర్వో పీ ప్రావీణ్య తెలిపారు. వరంగల్ జిల్లాలో సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 43,812 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓటర్లందరికీ స్లిప్స్ పంపిణీ చేశామన్నారు. వరంగల్ మండలంలో 21, ఖిలావరంగల్ 10, గీసుగొండ 4, సంగెం మండలంలో 3, నర్సంపేట 5, నెక్కొండ, పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట, ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో రెండు చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 12 రకాల ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని చూపెట్టి ఓటు వేయొచ్చన్నారు. ఈ నెల 27న ఓటుహక్కు ఉన్న పట్టభద్రులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక ఉద్యోగులకు సహకరించాలని కోరారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

ఖిలావరంగల్ : అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ కలెక్టరేట్‌లో డీఈవో డీ వాసంతి, డీఆర్డీవో కౌసల్యాదేవితో కలిసి అధికారులతో సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల కమిటీలతో గుర్తించిన 459 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

వడదెబ్బ తో వ్యక్తి మృతి

వర్ధన్నపేట, మే 25: వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఇల్లందలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాయపురం సమ్మయ్య(65) చేపలు, అటవీ జంతువులను వేటాడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వేటకు వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

కాజీపేట, మే 25 : సికింద్రాబాద్- కాజీపేట సెక్షన్‌లోని కరుణాపురం రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కరుణాపురం రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. అతడు వయసు 30-35 ఏళ్ల మధ్య ఉంటుందని, ఎడమ చేతిపై ఎన్ అంగ్ల అక్షరం పచ్చబొట్టు ఉన్నదని, పింక్ కలర్ టీ షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీకి తరలించామన్నారు.

పెట్రోల్ బంక్‌లో కల్తీ కలకలం

వాహనదారుడు బకెట్‌లో తీసుకొచ్చిన కల్తీ డీజిల్

ఖానాపురం, మే 25: అశోక్‌నగర్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో కల్తీ డీజిల్ పోశారం టూ నిర్వాహకులపై శనివారం వినియోగదారులు ఆగ్రహించారు. బాధితుడి కథనం ప్రకారం.. వరికోత యంత్రం నిర్వాహకుడు శుక్రవారం రాత్రి పెట్రోల్ బంక్‌కు వెళ్లి రూ. 4 వేల డీజిల్‌ను కొనుగోలు చేసి క్యాన్‌లో పట్టుకొని వెళ్లాడు. ఆ డీజిల్‌ను వరికోత యంత్రంలో పోయగా స్టార్ట్ కాలేదు. దీంతో వారు డీజిల్‌ను పరిశీలించగా నీరు ఉన్నట్లు గుర్తించి, బకెట్‌లో డీజిల్‌ను తీసుకొని బంక్‌కు వెళ్లి నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్వాహకులు చేసేదే మీ లేక తిరిగి రూ. 4 వేల డీజిల్ పోయడంతో వివాదం సద్దుమణిగింది. ఈ విషయమై బంక్ నిర్వాహకుడు మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌లో కల్తీ లేదని వాహనదారుడి క్యాన్‌లోనే నీళ్లు ఉండొచ్చని తెలిపారు.

'లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు'

గిర్మాజీపేట, మే 25: గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఉందా ఏమైనా అంగవైకల్యం ఉన్నదా అని తెలుసుకోవడానికి మాత్రమే గర్భస్థ పరీక్షలు చేయాలని, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో కాజీపేట వెంకటరమణ హెచ్చరించారు. తన కార్యాలయంలో శనివారం ఆయన పీసీపీఎన్డీటీ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలు తప్పనిసరిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకొని, స్కానింగ్ మిషన్‌కు సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్‌లో పొందుపర్చాలని సూచించారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు మాట్లాడుతూ లింగ బేధం లేకుండా స్త్రీ, పురుషులు సమాన సంఖ్యలో ఉన్నప్పుడే ప్రకృతిపరంగా అసమానతలు ఉండవన్నారు. సదస్సులో ప్రోగ్రాం అధికారి పద్మశ్రీ, ఆచార్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

బాధిత మహిళకు న్యాయం చేయాలి

కమలాపూర్, మే 25 : నిరుపేద లంబాడీ యువతి భూక్యా సరితను పెళ్లి చేసుకుని మోసం చేసిన రాముపై చర్యలు తీసుకుని బాధిత మహిళకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్ డిమాండ్ చేశారు. శనివారం కమలాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత మహిళతో కలిసి నిరసన తెలిపారు. కమలాపూర్ జీపీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాము హనుమకొండ బాలసముద్రంలో నివాసముంటున్న భూక్యా సరితకు మాయమాటలు చెప్పి వివాహం చేసుకున్నాడు. వీరికి కూతురు ఉన్నది. కాగా, కుటుంబ సభ్యుల ఒత్తిడితో రాము బాధితురాలికి తెలియకుండా రెండో పెళ్లి చేసుకుని తప్పించుకుని తిరుగుతున్నాడు.హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రూ.3లక్షలు, 60గజాల ఇంటి స్థలం, పోషణ ఖర్చు కోసం నెలనెలా రూ.3 వేలు ఇస్తానని పెద్దమనుషుల సమక్షంలో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాముపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే జీపీ, పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర।। 9490421153, 9652979107
KMM_11663

WANTED
jobs Apply Now!
★Wanted experience Male & Female Teachers Nursery to 10th (E/M), Good Salary for Fluent English for all Subjects. Elohim School, Kommala, Wgl. Cell: 9390112329, 7702026999.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-00

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, స్థబ్ధీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం।।ల సేవలు అందించబడును.
సంప్ర।। 6281476205, 9440325526
KMM_11654

CHANGE OF NAME
I, YESIREDDY NEERAJA, W/o. YESIREDDY LAXMINARAYANA (New Name), (purpose of Passport) previously Named YESIREDDDY NEERAJA, W/o. LAXMINARAYANA YESIREDDY (Old Name), resident of H.No. 20-15-78, Perukawada, East Fort Warangal, Warangal Dist., T.S., India. and solemnly declare.

CHANGE OF NAME
★I, MUTHINENI SUMALATHA (New Name), previously called MUTHINANE KEERTHANA (Old Name), and R/o. H.No. 4-66, Geesugonda Village and Mandal, Warangal Dist., T.S., India, and solemnly declare.
NTW-00

శుభవార్త
★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికం